www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 21 అక్టోబర్ 2023



వైసిపి పాలనలో ఏరులై పారుతున్న మద్యం

మాట్లాడుతున్న 'చేజర్ల'

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: వైసిపి పాలనలో మంచినీళ్లు దొరకని గ్రామాలు ఉన్నాయేమో గాని, మద్యం దొరకని గ్రామాలు లేవని, మద్యం ఏరులై పారుతుందని టిడిపి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చెజర్ల వెంకటేశ్వర్లరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా మద్య నిషేధం చేస్తామని చెప్పి దశలవారీగా గ్రామ గ్రామానికి విస్తరించేలా చేశారన్నారు. మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహిస్తున్న పుట్టగొడుగుల బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా మద్య నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక నిషేధం మరిచి దశలవారీగా మద్యాన్ని విస్తరించారన్నారు. వైఎస్ జగన్ మాట తప్పి మడమ తిప్పారని మద్య నిషేధం ఆటకెక్కించి నాసిరకంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.

సైదాపురంలో దోపిడీ ముఠా హల్‌చల్..!

అధికార వైసిపి, టిడిపి నేతల స్నేహబంధం... అధికారంలో సహకారంతో సైదాపురాన్ని దోపిడీ ముఠా చుట్టేసింది. ఒకటి కాదు.. రెండు కాదు.. సుమారు రూ.300 నుంచి రూ.500 కోట్ల భారీ దోపిడీని అడ్డంగా కొనసా గిస్తు న్నారు. చెన్నయ్ నుంచి చైనా దాక నెల్లూరు నేతల అవినీతి ఏరులై పారుతోంది. అక్రమ మైనింగ్‌కు అడ్డు కోవాల్సిన అధికార యంత్రాం గం మామూళ్ల మత్తులో దగ్గరుండి సహకరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సైదాపురం తెల్లరాయి అక్రమ రవాణా అధికార వైసిపిని కుదిపేస్తోంది. ప్రజా ప్రతినిధులు, రాజకీయనేతలు నువ్వా నేనా అన్నట్లు దోపిడీ కొనసాగి స్తున్నారు. కెజిఎఫ్‌ను మించిన దందా సైదాపురంలో సాగుతోంది. వైసిపితోపాటు కొందరు టిడిపి నేతలు ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది.

- ◆తెల్లరాయితో రూ.300 కోట్లు హాంఫట్
- ◆అధికార, ప్రతిక్ష నేతలే సూత్రధారులు
- ◆చెన్నయ్ టు చైనా
- ◆వైసిపిని కుదిపేస్తున్న మైనింగ్ దందా

తెల్లరాయి ఉన్న దృశ్యం (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సహజవనరులను దోచుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి అధికార, ప్రతిపక్ష నేతలు భారీగా దందా చేస్తున్నారు. ఇప్పటికే ఇసుక, గ్రావెల్ ముఠాలు జిల్లా వ్యాపితంగా కొనసాగుతున్నాయి. అధికారపార్టీ నేతలు ఇందులో కీలకమైన వ్యక్తులు ఉన్నట్లు తెలుస్తుంది. అక్రమ రవాణాను అరికట్టాల్సిన ఎస్ఇబి అధికారులు మౌనంగా ఉన్నారు. అధికారపార్టీ నేతలు, ప్రజా ప్రతినిధుల బెదిరింపుల ప్రమేయంతో మనకెందుకులే అన్నట్లు వ్యవహరి స్తున్నారు. వెంకటగిరి నియోజక వర్గం సైదాపురం మండలంలోని తెల్లబంగారం (తెల్లరాయి) అక్రమ రవాణాతో భారీ గిరాకీ కుంభకోణం బయటపడుతోంది. ఇక్కడ ఎన్నో ఏళ్ల నుండి తెల్లరాయి క్వారీలున్నాయి. రాష్ట్రంతోపాటు, ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. గతంలో ఒక టన్ను రూ.2 వేలు మాత్రమే ధర పలికేది. ఇటీవల చైనాలో తెల్లరాయికి భారీ గిరాకీ పెరిగినట్లు సమాచారం. ఒక్క టన్ను తెల్లరాయి ప్రస్తుత మార్కెట్ ధర రూ.22 వేలుగా తెలుస్తోంది. ఐదారు నెలల నుంచి భారీగా ధరలు పెరగడంతో అందరి నేతల కన్నుల సైదాపురం మండలంపై పడింది. అధికార పార్టీ ఎంఎల్ఎలు, ప్రజా ప్రతినిధులు ఈ దందాలో కీలకంగా ఉన్నట్లు తెలుస్తోంది. మైనింగ్‌కు అనుమతి తీసుకున్నప్పటికీ అడ్డదారిలో ప్రతి రోజూ వందల లారీలు తరలిపోతున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు నగరంలోని ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక తాను లీగల్‌గా వ్యాపారం చేస్తున్నానని, ఒకరు చెబుతుండగా, మరో వ్యక్తి అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని ఈ డబ్బు వచ్చే ఎన్నికల్లో కీలకం కానుందంటూ ఆరోపణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని పలువురు అధికారపార్టీ ఎంఎల్ఎలు, ప్రజా ప్రతినిధులు, టిడిపికి చెందిన కొందరు వ్యక్తులు ఈ దందాలో కలిసి మెలిసి పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులు ముడుపులు పుచ్చుకొని చూసీ, చూడనట్లు విమర్శలు వస్తున్నాయి. రాజధాని నుంచి పెద్ద వ్యక్తుల ప్రమేయం ఇందులో ఉందని సమాచారం.

రూ.300 కోట్లు భారీ దోపిడీ..!

సైదాపురం మైనింగ్ ముఠా ఆగడాలు బయట కొస్తు న్నాయి. గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా ఇప్పటికే వందల కోట్ల తెల్లబంగారం దేశం దాటిపోయింది. సైదాపురం మండలంలో సుమారు 2 లక్షల టన్నుల తెల్లరాయి నిల్వలున్నట్లు సమాచారం. ఈ మైనింగ్ కోసం అను మతులు కొందరు తీసుకు న్నారు. భారీగా ధరలు పెరగడంతో అక్రమార్కులు సైదాపురం చేరుకున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఇక్కడ నుంచి రోజు వందల లారీలు జిల్లా సరి హద్దులు దాటుతున్నాయి. సైదాపు రం నుంచి చెన్నయ్ ఓడరేవు, అక్కడ నుంచి చైనాకు తరలిస్తా రు. ఒకసారి టన్నుకు రూ.20వేల ధర పెరిగినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న అధికార వైసిపి నేతలు గద్దల్లా వాలిపోయారు. అప్పటికే స్థానికంగా ఉన్న టిడిపి నేతలు కలిసి వ్యాపా రాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. టిడిపికి చెందిన ఓ మండల నాయకుడు రూ.24 కోట్లు జిఎస్‌టి చెల్లించినట్లు తెలుస్తోంది. ఇక అధికార వైసిపి నేతల పరిస్థితి ఏమిటో చెప్పనక్కర లేదు. మైనింగ్ లీజు ధారులు చెల్లించింది ఇలా ఉంటే అక్రమార్కులు ఏమేరకు దోచుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించాల్సిన రెవె న్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు ఎక్కడా స్పందించకపోవడం ప్రశ్నిస్తున్నారు. అక్రమ మైనింగ్ వ్యవహారం అధికార వైసిపిని కుదిపేస్తుంది. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఇప్పటికే సుమారు రూ.300 కోట్ల మేర దోపిడీ జరిగినట్లు విమర్శలు వస్తున్నాయి. అధికారులు ప్రత్యేక దృష్టిపెడితే తెల్లబంగారం అసలు రంగు బయటపడుతుంది.

మాట్లాడుతున్న ఎస్‌పి డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డి

నిందితులు అరెస్టు

రూ.15 లక్షల విలువగల చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు: తమ విలాసాలకు, జల్సాలకు అవసరమైన నగదు కోసం దొంగతనాలే లక్ష్యంగా చేసుకొని జీవనం సాగిస్తున్న ముగ్గురు పాత నేరస్తులను పోలీసులు అరెస్టు చేశారు. బుచ్చిరెడ్డి పాలెం ప్రాంతానికి చెందిన షేక్ షావుల్ అలియాస్ రోషాక్, ముత్తుకూరు గ్రామానికి చెందిన షేక్ గౌస్‌బాషా అలియాస్ గుడ్డి గౌస్, జనార్దన్‌రెడ్డి కాలనీకి చెందిన షేక్ అబీదీలను అదుపులోకి తీసుకోవడంతోపాటు ఆ ముగ్గురు నుంచి రూ.15 లక్షల విలువ చేసే బంగారం నగలను స్వాధీనం చేసుకు న్నారు. శుక్రవారం నగరంలోని ఉమేష్ చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మూడు బృందాలు అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) హిమవతి, అడిషనల్ ఎస్‌పి (క్రైం) వివిఆర్‌పిబి ప్రసాద్ సూచనలతో రూరల్ డిఎస్‌పి పి.వీరాంజనేయరెడ్డి, సిసిఎస్ డిఎస్‌పి ఎ.శివాజీరాజుల పర్యవేక్షణలో వెంకటాచల సత్రం ఇన్‌స్పెక్టర్ టి.అంకమరావు, సిసిఎస్ ఎస్ఐ ఎం.ఉమాశంకర్‌లు వారి సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. పగటి సమయంలో ఇళ్లకు వేసిన తాళాలను పగలకొట్టి నేరాలకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులు వెంకటాచల సత్రం వైపు ఎపి39 బిజి 4659 పల్సర్ బైక్‌మీద వెళ్తున్నట్లు పక్కా సమాచారం వచ్చిందన్నారు. సమాచారం వచ్చిన వెంటనే హుటా హుటిన పోలీసు బృందం ఆ ప్రాంతానికి చేరుకొని వెంకటాచల సత్రం సమీపంలోని టోల్ ప్లాజా ప్రాంతంలో బైక్‌మీద వెళ్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా పలు ప్రాంతాల్లో ఇంటికి తాళాలు పగలగొట్టి దొంగతనం చేసిన రూ.15 లక్షల విలువ చేసే బంగారు నగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను అదుపులోకి తీసుకొవడంలో ప్రతిభను కనపరిచిన క్రైం బ్రాంచ్ సిబ్బందికి రివార్డులు అందజేశారు.

పోరాటంతోనే ఒపిఎస్ సాధన

నెల్లూరులో దీక్షలు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

కందుకూరులో దీక్షలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

పోరాటాల ద్వారానే ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుందనేందుకు గతంలో చేసిన ఉద్యమాలే ప్రత్యేక్ష సాక్ష్యమని, తిరిగి అటువంటి పోరాటాలు చేయడం ద్వారానే పాతపెన్షన్ విధానాన్ని సాధించుకోగలమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయులు ఒపిఎస్ సాధన కోసం నిరవధిక దీక్షలు రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షా కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ సమరశీల పోరాటాలకు దిక్సూచిగా యుటిఎఫ్ ముందుంటుందన్నారు. 1982లో రీ గ్రూపింగ్ స్కేల్ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేల్ సాధన, అప్రంటీస్ విధానం రద్దు కోసం చేసిన పోరాటాలు సాధించిన విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాలకులు ఎప్పుడూ సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపరని, పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఉద్యమం తీవ్రరూపం దాల్చుతుందన్నారు. పాతపెన్షన్ సాధన కోసం యుటిఎఫ్ చేస్తున్న నిరవధిక దీక్షా శిబిరానికి పెన్షనర్స్ సంఘం నాయకులు ఎస్‌కె గౌస్‌బాషా, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్.సతీష్, పూలే టీచర్స్ యూనియన్ నాయకులు వెంకటరత్నం, శ్రామిక మహిళా నాయకులు ఎస్‌కె రెహెనాబేగం, ఎస్‌కె షాహినా బేగం, రైతు సంఘం నాయకులు మూలే వెంగయ్య, సిఐటియు నాయకులు టివివి ప్రసాద్, షార్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హుస్సేన్, డివైఎఫ్ఐ నాయకులు బి.నరసింహ, కార్మికులు దీక్షా శిబిరానికి విచ్చిసి తమ సంఘీభావం తెలియజేశారు. సాయంత్రానికి నిరవదిక దీక్ష శిబిరంలో కూర్చున్న నాయకులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో నాయకులకు రక్త పోటు ఎక్కువగా ఉండటం, సుగర్ శాతం తగ్గిపోవడం వంటి అనారోగ్య సమస్యలను గుర్తించారు. రెండవ రోజు నిరవధిక దీక్షా శిబిరంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతిశర్మ, జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు, జిల్లా కోశాధికారి ఎ.మురళీధరరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, జిల్లా కార్యద ర్శులు కె.నాగిరెడ్డి, ఎస్‌కె ఖాజావల్లి, జి.దయాకర్, ఈ.బాలరాగయ్య, సిపిఎస్ నాయకులు ఎస్ సుబ్రహ్మణ్యం, కె.భాస్కర్‌రావులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: పాత పెన్షన్ ని పునరుద్ధరించాలని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు శుక్రవారం కందుకూరు దాచురి రామిరెడ్డి విజ్ఞాన భవన్‌లో నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ నిరాహార దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన నెల్లూరు జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోనికి రాకముందు వారం రోజుల్లో నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కి సిపిఎస్ కు బదులుగా దుర్మార్గమైన జిపిఎస్ విధానాన్ని తీసుకొచ్చిందని దీనివలన ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు తీవ్రంగా నష్టపోతాయని తెలియజేశారు. నిరాహార దీక్షలో కందుకూరు మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, బీవి.వి.పాలెం మండల ప్రధాన కార్యదర్శి చలంచర్ల శ్రీనివాసులు, బీజి. సతీష్, డి.మాధవరావు,బీటి.సుధాకర్ రావు, పొన్నలూరు, పి.మురళికష్ణ, ఎం.హనుమంతరావు పాల్గొన్నారు. ఈ దీక్షలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులకు సాయంత్రం ఐదు గంటలకు సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు నిమ్మకాయ రసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు

స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పని చేయాలి

ప్రజాశక్తి-పొదలకూరు: స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా అధికారులు, బిఎల్ఓ, బిఎల్ఎలు పనిచేయాలని భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని సర్వేపల్లి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ బి. చిన్న ఓబులేసు అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కె.వీర వసంతరావు తో కలిసి, మండలంలోని బిఎల్ఓలు, బిఎల్ఎలతో సమావేశం నిర్వహించి స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన ఓబులేసు మాట్లాడుతూ ఫారం 6, ఫారం7, ఫారం8 దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఓటరు జాబితాలో ఉండి మరణించిన వారి పేర్లను ఫామ్-7తో తొలగించాలని, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు జారీచేసిన మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా జాబితా నుంచి పేర్లు తొలగించాలని పేర్కొన్నారు. ఇంటింటి సర్వే పూర్తిచేసి, సదరు వివరాలను బి.ఎల్.ఓ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. నవంబర్ 4-5 తేదీల్లో డిసెంబర్ 2,3 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్‌ను నిర్వహించాలన్నారు. ఈ ప్రత్యేక రోజుల్లో ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు, బిఎల్ఏలు ఉండి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. తది జాబితాను జనవరి 5 కల్లా సిద్ధం చేయాలన్నారు.ఒకే డోర్ నెంబర్‌తో ఉండే ఓటర్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రతి దరఖాస్తు ఫైల్ అందుబాటులో ఉండాలని, ఎన్నిల కమిషన్ జారీ చేసిన నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పకడ్బందీగా స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పన దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీ.టీ ఎన్ఎస్ఎస్ గణేష్, బిఎల్ఓలు, బిఎల్ఎలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్పెషల్ కలెక్టర్

వివిపాళెంలో ప్రజా బ్యాలెట్

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: కేంద్ర ప్రభుత్వ షరతులకు తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తుందని వలేటివారి పాలెం సిపిఎం మండల ఇన్‌ఛార్జి జీవీబీ కుమార్, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి. సురేష్ లు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రకరకాల పేర్లతో కరెంట్ ఛార్జీలను పెంచి సామాన్యులపై ఆర్థిక భారాలను మోపడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో వలేటివారిపాలెం మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్ లో ప్రజా బ్యాలెట్ పేరుతో ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరిగింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుక రావడం, వాటిని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్సాహం చూపడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంచడం వలన పెట్రోలు డీజిల్ చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. అనంతరం ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని సిపిఎం మండల కార్యదర్శి మాదాల రమణయ్య ప్రారంభించారు. రాజకీయాలకతీతంగా ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి ప్రజా బ్యాలెట్ ఓటింగ్ లో పాల్గొన్నారు. 150 మంది ఓటింగ్ లో పాల్గొన్నారని, 149 మంది కరెంట్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ఓటింగ్ లో పాల్గొన్నారన్నారు. ఒక్కరు మాత్రమే ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలను సమర్ధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు దువ్వూరి.జాన్, గుండ్లతోటి. మాధవమూర్తి,డి. ఎం.రాయుడు, పర్రె.భాస్కర్ రావు, పర్రె.శివ,జక్రయ్య, కేశవులు,ప్రజా సంఘాల నాయకులు మిట్టనోసల. సుభాను,సిపిఐ నాయకులు గాలం. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వలేటివారి పాళెంలో ఓటేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లూరు: పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని, సిపిఎం ఆధ్వర్యంలో గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో, ప్రజా బ్యాలెట్ నిర్వ హించారు. శుక్రవారం సీపీఎం మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు ఈ ప్రజా బ్యాలెట్ ను ప్రారంభిస్తూ మొదటి ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాయుడు, దువ్వూరు జాన్, కొట్టే వెంకయ్య గుత్తి స్టాలిన్, దా మా కృష్ణయ్య, షేక్ షరీఫ్ గడ్డం రాజేష్, దాసరి సీతా రామ్, షేక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

గుడ్లూరులో

ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దష్టి సారిస్తున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మండలంలోని వరిగొండ గ్రామంలో శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.ఆలయ చైర్మన్ కోసూరు రవీంద్రయ్య, స్థానిక వైసీపీ నాయకులు గూడూరు విష్ణు మోహన్ రెడ్డి, ఈఓ తాత శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యులు అర్చక బందం మంత్రి గోవర్ధన్ రెడ్డికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి కాకాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆలయాల అభివద్ధిపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దష్టి సారిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, నెల్లిపూడి సునీల్ రెడ్డి, కోట శేఖర్ రెడ్డి, కార్యకర్తలు, అధికారులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనానికి వెళుతున్న దృశ్యం

భావ వ్యక్తీకరణే బంగారు భవితకు బాట

ప్రజాశక్తి-కందుకూరు: బాల్య వివాహాలు నేరమని తల్లిదండ్రులతో పాటు అందులో భాగస్వామ్యులైన వారందరికీ కఠిన శిక్షలు ఒటాయని బాలల సంక్షేమ కమిటీ సభ్యులు (ఏపీ ప్రభుత్వ),వ్యక్తిత్వ వికాస నిపుణులు వెల్ విషర్ శంకర్ హెచ్చరిం చారు.విద్యార్థులు సామాజిక బాధ్యతగా దీనిపై గ్రామాల లో చట్టంపై అవగాహన కల్పించాలని సూచించా రు.ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం జరిగిన ఫ్రెషర్స్ డే సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు తల్లి,దండ్రులు, గురువులను ప్రేమించాలని అదే వారి అభ్యున్నతికి మార్గదర్శక మన్నారు.కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతే తమకు ముఖ్యమని భావించిన ఫలితంగా 120 సీట్లతో ప్రారంభమైన ప్రకాశం అటానమస్ స్టేటస్ ను సాధించిందన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్, ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెల్ విషర్ శంకర్ ను యాజమాన్యం విద్యార్థులు అధ్యాపకులు ఘనంగా సత్కరిం చారు.

సన్మానిస్తున్న దృశ్యం

సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యం

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు సిబ్బంది నుంచి నేరుగా అర్జీలను స్వీకరిం చారు. సిబ్బందితో ముఖ ముఖిగా మాట్లాడుతూ వారి సమస్య లను, ఇబ్బందులను ఆలకించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విధినిర్వహ ణలో బాధ్యతగా విధులు నిర్వహిం చాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరికలు చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా మీతో పాటు మీ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతారని, తద్వారా ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్ నష్టపోతారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) హిమవతి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

ఈదూరులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని ఈదూరు గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మండపం, ఈదూరు పరిసర గ్రామాల నుంచి 420మంది వివిధ ఆరోగ్య పరీక్ష నిర్వహించుకొని మందులు తీసుకున్నారు.స్థానిక సర్పంచ్ టంగుటూరు శ్రీలక్ష్మి, వైసీపీ మాజీ కన్వీనర్ టంగుటూరు పద్మనాభ రెడ్డి సురక్ష ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించి వైద్య చికిత్సల పట్ల సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పద్మనాభ రెడ్డి మాట్లా డుతూ పేదల ఆరోగ్యాల పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దష్టి సారిస్తున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, ఇఒఅండ్‌పిఆర్‌డి నారాయణరెడ్డి, మెడికల్ ఆఫీసర్ రాధిక, ఎంపిహెచ్‌ఒ కష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు జి. గీతా కుమారి, జి.శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని వైద్య సేవలను ప్రజలంతా వినియోగిం చుకునేలా అధికారులు, కార్యదర్శులు పర్యవేక్షిం చాలని శర్మద పేర్కొన్నారు. నెల్లూరులోని హను మాయమ్మ వీధి, ఇసుక డొంక, టైలర్స్ కాలనీ, బాలాజీ నగర్4, ఆకుతోట తదితర ప్రాంతాలలో జరుగుతోన్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను శుక్రవారం టిపిఆర్‌ఒ ప్రసాద్, జిజియా బాయలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ వైద్య సేవలు ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తు న్నామని ప్రజలు ఆరోగ్య సేవలు పొందాలన్నారు. వైద్య శిబిరాలలో పరీక్షలు, వైద్య సేవలు, మందులు ఉచితంగా అందజేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

'వైసిపిది చెత్త పాలన'

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని 8వ వార్డు లో బాబు తో నేను కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు అధ్వర్యంలో శుక్రవారం జరిగింది. పరమచెత్తగా పరిపాలిం చడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రికార్డ్ సష్టించారని, ఈ నాలుగేళ్లలో ఒక్క మంచిపని కూడా చేయలేక చతికలబడ్డారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. బాబు తో నేను కార్యక్రమంలో భాగంగా, కందుకూరు పట్టణంలోని 8వ వార్డు హీరోహోండా షో రూం వెనుక వైపు ప్రాంతాలలో నాగేశ్వరరావు ఇంటింటి కరపత్రాలతో ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, రావి రాంబాబు, స్థానిక నాయకులు మహర్షి శ్రీను, కాకుమాని సింగయ్య, కొంజేటి మహేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు..

నేటి నుంచి పోలీసు అమరవీరుల వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు: నేటి నుంచి ఈ నెల 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అమర వీరుల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతేడాది లానే ఈ సంవత్సరం పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా ఈ నెల 22 నుంచి 31 వరకు పోలీసుల త్యాగాలు, పరాక్రమాలు తెలియజేసే చిత్రాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. 31వ తేదీ వరకు సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తుల అణిచివేత ,పోలీసుల త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు బ్రేవరీస్ చిత్రాలను జిల్లా వ్యాప్తంగా సినిమా హాళ్లలో, స్థానిక కేబుల్ టి.వి లలో ప్రసారం చేస్తున్నామన్నారు. ఈ నెల 25 న పోలీసు కుటుంబాలలోని కేవలం మహిళల కొరకు ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని పోలీసు కుటుంబాలలోని మహిళలు, మహిళా పోలీసు ఉద్యోగులు వినియోగించు కోవాలని పిలుపు నిచ్చారు. ఈనెల 26, 27 తేదిలల్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 26 నుండి 27 వ తేదీ వరకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ తో పాటు సబ్ డివిజన్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్ ల స్థాయిలో ఓపెన్ హౌస్ లు నిర్వహించనున్నారు. ఈ నెల 28 న జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసులు తమ పరిధుల్లో మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి సామాజిక సేవను చాటనున్నాట్లు తెలిపారు.ఈనెల 30 న పోలీసు అమరుల కుటుంబాల్లోని ప్రత్యేక సాధకులను గుర్తించి వారికి సన్మానం చేయడం, వారి సేవలను ప్రశంసిస్తామన్నారు. ఏక్తా దివాస్ సందర్భంగా సమైక్యత భావాన్ని చాటుతూ ప్రజల సహకారంతో ఈనెల 31 న జిల్లా వ్యాప్తంగా సమైక్యతా పరుగు (రన్ ఫర్ యూనిటి) నిర్వహిచడంతో పోలీసు అమర వీరుల వారోత్సవాలు ముగుస్తాయన్నారు.

దళితుల హక్కుల సాధన కోసం ఢిల్లీలో ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం, భూ సమస్యల పరిష్కారం కోసం దళితవాడలలో సంతకాల సేకరణ, డిసెంబరు 4న ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో దళితసోదరులు హాజరై జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. శుక్రవారం నగరంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎన్. రఘురామయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు అత్యాచారాలు పెరిగాయన్నారు. సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేశారని , రిజర్వేషన్లను అమలు చేయకుండా లౌకిక భారత రాజ్యాంగానికి ముప్పు తెస్తూ, మనువాద భావజాలాన్ని అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోనూ రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగారుస్తూ 41 సి ఆర్ పి సి క్రింద స్టేషన్ బెయిల్ ఇచ్చి దళితులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. దళితులకు తిప్ప పోరంబోకు, వాగు ,వంక భూములకు హక్కులు కల్పించి పట్టాలిచ్చి పంపిణీ చేయకుండా 9/77 చట్టాన్ని కాలరాసి భూస్వాముల పక్షాన నిలబడుతుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళితులకు తీరనిద్రోహం చేస్తున్నారన్నారు. ఈ సమస్యల సాధన కోసం కెవిపిఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలో సంతకాల సేకరణ చేయించాలన్నారు. డిసెంబర్ 4వ తేదీ ఢిల్లీలో జరుగుతున్న ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, నాయకులు గోని దయాకర్, నూకలపాటి. మోహన్ రావు, బీసీ భాస్కర్, కే జాన్, పారిచర్ల శ్రీనివాసులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు

తెలుగును పాలనా భాషగా పటిష్ట పరచాలి

ప్రజాశక్తి-కావలి : తెలుగు భాషను పాలనా భాషగా పటిష్టంగా అమలు చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలన కార్యక్రమాల్ని తెలుగులోనే నిర్వహించాలన్నారు. ప్రాథమిక విద్యను మాతృభాషలో కనీసం 30శాతం అభ్యసించుకుంటే అది మాతృభాషగా మారుతుందని యునెస్కో హెచ్చరించిందన్నారు. జిల్లాలో అధికార భాష శాఖలు ఏర్పాటు చేసి తీరుతెన్నులపై పరిశీలించాలని కోరారు.కవులు, కళాకారులు, మేధావులు నిరంతరం తెలుగుభాషను వన్నె తెచ్చే విధంగా ప్రజల కొరకు కృషి చేయాలన్నారు. వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులుని స్ఫూర్తిగా తీసుకొని, భాషా పరిరక్షకులు రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని నిరంతరం కృషి చేయాలని కోరారు.

క్షతగాత్రులను ఆస్పత్రికి చేర్చిన సిఐ

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రమాదంలో గాయపడిన వారిని సకాలంలో మానవతా దృక్పథంతో స్పందించిన సిఐ గిరిబాబు క్షతగాత్రులను ఆస్పత్రికి చేర్చారు. శుక్రవారం మండల పరిధిలోని దాసరిపల్లి వద్ద మోటార్ బైక్ పై వస్తున్న బెలుగూరి కొండయ్య, లక్ష్మయ్య ద్విచక్ర వాహనం వెనుక టైరు ఊడిపోయి పేలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. దుత్తలూరు నుండి ఉదయగిరికి వస్తున్న సిఐ.గిరిబాబు ఈ ప్రమాదం జరిగినట్లు భావించి వాహనాన్ని నిలిపి లక్ష్మయ్య తలపై తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనం రావడం ఆలస్యం అవుతుందని వెంటనే పోలీస్ వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించిన సిఐకు లక్ష్మయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

తాగునీటి సమస్యకు చర్యలు

ప్రజాశక్తి-కావలి : కావలి మున్సిపాలిటీలో తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు నూతనంగా వచ్చిన కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ చర్యలు చేపట్టారు. శుక్రవారం ఆయన కావలి పట్టణానికి నీరు సరఫరా చేసే ఎస్.ఎస్. ట్యాంకును మున్సిపల్ డి.ఇ.తో వారిద్దరూ సందర్శించారు. ట్యాంక్‌లో ఉన్న నీటి మట్టం, శుద్ధి చేసే విధానాలను పరిశీలించారు. అనంతరం జనతాపేటలో జరిగిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఆర్.డి.ఒ. వి.కె. శీను నాయక్‌తో కలిసి పాల్గొన్నారు.

విట్స్‌లో 'ఫ్రెషర్స్ డే'

ప్రజాశక్తి-కావలి : వి.బి.ఆర్. విట్స్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం "ఫ్రెషర్స్ డే" సెలబ్రేషన్స్, ప్రీ దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవంలో ఇ.సి.ఇ. విభాగధిపతి డాక్టర్ ఆర్.ప్రశాంతి నూతన విద్యార్థులతో సమాజంలో ఎలా ఉండాలో, కళాశాలలో మెలగాల్సిన విధానాలు, బి.టెక్ కలబుర్గాల్సిన ప్రతిభను ఉద్దేశించి ప్రతిజ్ఞ చేయించారు. బి.టెక్ మూడవ సంవత్సర విద్యార్థినిలు "ప్రీ దసరా" సంబరాలలో భాగంగా బతుకమ్మ, కోలాటం, బొమ్మల కొలువు, నవరాత్రి దుర్గ వంటి, రంగోలీ వంటి కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధోపాధ్యాయ విద్యార్థులు అద్భుతంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ దత్తాత్రేయ శర్మ, సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొని అభినందించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కలిగిరి : దసరా పండుగను పురస్కరించుకొని కలిగిరి జెడ్‌పి హైస్కూల్ ఏర్పాటు చేసిన బండారు యానాదయ్య క్రికెట్ పోటీలను శుక్రవారం మండల స్థాయి నాయకులు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ శారీరక ధారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గత 20 సంవత్సరాలుగా కలిగిరిలో పండుగ సందర్భాలలో పలు రకాల ఆటలపోటీలను జరుపుకోవడం ఆనవాయితీగా ఉందన్నారు. క్రీడలు స్నేహపూర్వకంగా ఆడుకోవాలని వివాదాలకు చోటువద్దని గెలుపు ఓటములు సహజమని నాయకులు, వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో చేవ్రెడ్డి సుబ్బారెడ్డి, బండారు లక్ష్మీనారాయణ, మల్లికార్జున, రాంబాబు, అవినాష్, ఉసా మాల్యాద్రి, బండారు మధు, పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని కేశవరం సచివాలయం పరిధిలోని ఎస్సి ఎస్టీ కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం రెండవ రోజు కొనసాగింది. ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కేశవరం సర్పంచ్ రావిప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. మహిళ హారతులు, ప్రజలు పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. ఇంటింటికీ వెళ్లి వారికి ప్రభుత్వం నుంచి వచ్చిన లబ్ధిని తెలియజేసి, వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపికి ఓటు వేసి, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ బాబు, తహశీల్దార్ పద్మావతి, మండల కన్వీనర్ పాలంకి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ రవీంద్రారెడ్డి, వంటేరు రామచంద్రారెడ్డి, ఇప్పా మదనమోహన్ రెడ్డి, జెడిపిటిసి శివలీలమ్మ, సురే సేషారెడ్డి, ఉప సర్పంచ్ గనాది రవిచంద్ర, వట్టికాల బాలయ్య, వెంకట రమణయ్య, కొండాలు మాల్యాద్రి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, యనమల ప్రసాద్, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రానికి బియ్యం వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి 10 కట్టల బియ్యాన్ని కావలి ఉషా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సతీష్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ మానసిక వికలాంగులు, నిరాశ్రయులు కేంద్రాన్ని నడుపుతున్న సాయం ప్రతినెల అందజేస్తున్నామన్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ సింహాద్రిరావు మాట్లాడుతూ ఎటువంటి ప్రభుత్వ సహాయం లేకపోయినా దాతల సహాయంతో ఈ కేంద్రాన్ని నడుపుతున్నామని, దాతలు వచ్చి సహాయం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉషా నర్సింగ్ హోమ్ సిబ్బంది, ఆదరణకేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

పోలీసులకు సన్మానం

ప్రజాశక్తి-కొడవలూరు : సమర్థవంతంగా విధులు నిర్వహించి బదిలీ అయిన పోలీస్ అధికారులకు నార్త్ రాజుపాలెం బిసిఆర్ అతిథి గృహం ప్రాంగణంలో ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు. కొడవలూరు ఎస్ఐగా మూడేళ్లపాటు సమర్థవంతంగా శాంతిభద్రతలు కాపాడిన జి.సుబ్బారావు కోవూరు సిఐగా పనిచేసి బదిలీ అయిన కె రామకృష్ణారెడ్డి, బుచ్చి సిఐగా పనిచేస్తున్న జి.కోటేశ్వరరావులను శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నియోజకవర్గంలో పనిచేసిన పోలీస్ అధికారులు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సమర్థవంతంగా శాంతిభద్రతలను కాపాడారని కొనియాడారు. మంచి పోలీసు అధికారులను సన్మానించుకోవడం మంచి అధికారులను ప్రోత్సాహించడమేనన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ గతంలో ఎస్ఐగా మూడేళ్ల పాటు సుబ్బారావు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, వైసిపి మండల కన్వీనర్ గండం వెంకట శేషయ్య, విజయ డైరీ డైరెక్టర్ ఐనాల సునీల్ రెడ్డి, సొసైటీ బి.సుబ్రహ్మ, నల్లపురెడ్డి శ్రీనివాసులు, మారంరెడ్డి రంగారెడ్డి, నాయకులు కొండా శ్రీనివాసులురెడ్డి, ఎం.మాణిక్యరావు, ఎమ్‌డి కరిముల్లా, పెద్దిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బొచ్చు శ్రీనివాసులు పాల్గొన్నారు.

సరస్వతి అలంకారంలో అమ్మవారు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని జొన్నవాడ క్షేత్రం దేవీ శరన్నవ రాత్రులు సందర్భంగా 6వ రోజు శుక్రవారం శ్రీ కామాక్షి తాయి అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సరస్వతి అలంకారం సందర్భంగా అమ్మవారికి ప్రీతి కరమైన శ్వేతవర్ణ పుష్పాలతో అమ్మవారిని అలంకరించి, ఆలయ అర్చకులు వేదపండితులు శ్రీ సూక్త పారాయణ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తాగునీరు భోజన వసతి ఉచిత ప్రసాద వితరణ ఏర్పాట్లు దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి విరుపాక్షయ్య, పాలక మండలి సభ్యులు గుమ్మ రఘురామయ్య పర్యవేక్షించారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్‌మోపూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఐదవ రోజు అమ్మవారు నేడు అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో ఉభయకర్తలుగా బండారు రవీంద్రబాబు కుటుంబం వ్యవహరించింది.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలపాలిట వరమని 23వ వార్డు కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్య నాయుడు అన్నారు. శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లురుపాలెం సచివాలయం 22వ వార్డు, 23వ వార్డునకు సంబంధించిన మెడికల్ క్యాంపు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో మున్సిపల్ చైర్పర్సన్ కుమారి గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉండాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సిబ్బంది వారి శాఖ ద్వారా పౌష్టికాహారం స్టాల్‌ను కమిషనర్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు పరిశీలించారు. వైద్య శిబిరంలో దాదాపుగా 350 మందికి ఉచిత వైద్య సేవలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, శివ కోటారెడ్డి, తోకల తిరుపతమ్మ, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్, కొండా వెంకటేశ్వర్లు, ముజ్జు, తోకల వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నపరెడ్డి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఐసిడియస్ సిబ్బంది, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని మండల సచివాలయాల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిలకపాడు సచివాలయంలో స్థానిక సర్పంచ్ సిద్ధంరెడ్డి రమాదేవి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకుండా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్దేశమన్నారు. పేద ప్రజలు అధిక డబ్బులు ఖర్చు పెట్టి ఆర్థికంగా చితికి పోతున్నారనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోష్టికాహార స్టాల్స్‌ను అధికారులు పరిశీలించారు. శిబిరానికి వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రక్తహీనతతో బాధపడుతున్న వారికి అవగాహన కల్పించారు. మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగమణి, మండల వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాసులు నాయుడు, ఏపిలికుంట ఎంపిటిసి హజరత్ రెడ్డి, సర్పంచ్ నారాయణరెడ్డి, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు యాదవ్, ఖాదర్బాషా, నందవరం సర్పంచులు కృష్ణారెడ్డి, రామ్మోహన్, వైసిపి సోషల్‌మీడియా ఓంకారం శివ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : సామాన్య మానవుడికి కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ సచివాలయం-2లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచి గండూరి మంజుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎంఎల్ఎ పాల్గొని వైద్య సేవలను సమీక్షించి మాట్లాడుతూ జగనన్న వైద్య ఆరోగ్య సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఆరోగ్య సేవలు అందించడానికి 13 కౌంటర్లు పెట్టి ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారని, పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్లు ద్వారా కేస్ షీట్స్ కంప్యూటర్ సేవలందిస్తున్నారని, నిపుణులైన డాక్టర్లు సహాయంతో ప్రజలకు వైద్య సదుపాయాలు అందిస్తున్నారని, పేషెంట్లకు ల్యాబ్ టెస్టింగ్‌లో రిపోర్టులను పరిశీలించి మందులను ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటసుబ్బారావు, డాక్టర్ సీమతప్సం, కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సీనియర్ నాయకులు గండూరి శ్రీనివాసులు, టి.పెంచలయ్య, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, మద్దిబోయిన పద్మమ్మ, మద్దిబోయిన శేఖర్ యాదవ్, వార్డు సభ్యులు బొంత సుధీర్, పంచాయతీ కార్యదర్శులు చైతన్య, మహబూబ్ షా, ఎస్ఐ శేఖర్ బాబు, పోలీస్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న మాలేపాటి

మాలేపాటి ఆధ్వర్యంలో 'బాబుతో నేను'

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి శ్రేణులతో కలిసి "బాబుతో నేను" కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని బృందావనం కాలనీ నుండి బయల్దేరి, షాపులు, తెలిసిన వ్యక్తులను, ప్రజలను కలిసి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడును సైకో జగన్ అక్రమ కేసులు మోపి, జైలులో పెట్టించారని తెలిపారు. కేవలం ఆరోపణలు తప్ప, బాబు చేసిన తప్పు లేదన్నారు. అయన ఎలాంటి శిక్ష అనుభవించకుండా అగ్నిపునీతుడుగా బయటకు వస్తారని తెలిపారు. అందుకే 'బాబుతో నేను' అనే కార్యక్రమం చేస్తూ, ప్రజల్లో కరపత్ర ప్రచారం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ట్రంక్ రోడ్డులోని వస్త్రదుకాణాలు, షాపింగ్ కాంప్లెక్సులు, అన్నిటా ప్రచారం చేశారు. ఈ క్రమంలో అన్నపూర్ణ క్లాత్ మార్కెట్, నవోదయ, అరుణోదయ, మార్కెట్లు, జిడి కాంప్లెక్స్, మన్నెం గోపాలకృష్ణ కల్యాణ మండపం వరకు ఈ కార్యక్రమం సాగించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కటకం రాము, తటవర్తి వాసు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, గుత్తికొండ కిషోర్ బాబు, ఎన్.శ్రీనివాసులు, సురేంద్ర, దేవకుమార్, వస్త్ర వ్యాపారులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

'దళిత ద్రోహి సిఎం జగన్'

ప్రజాశక్తి-వరికుంటపాడు

రాష్ట్రంలో సాగుతున్న నియంత నిరంకుశ పాలన రాజహింస ద్వారా దళితులపై జరుగుతున్న దాడులతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దళిత ద్రోహిగా మిగిలారని టిడిపి రాష్ట్ర ఎస్‌సిసెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అనంతపురం నుండి అమరావతి వరకు చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం వరికుంటపాడుకు చేరుకుంది. ఈ యాత్రకు వరికుంటపాడు మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో జడదేవి వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వరికుంటపాడు వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార వైసిపి పాలనపై దళితులపై జరుగుతున్న దాడులను ఖండించలేని ఎస్‌సి, బిసి మంత్రులు గ్రామాల్లోకి వస్తే చెప్పులతో కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అంధకారంలో కూలిపోయిందని, ఫ్యాక్షనిస్టు పరిపాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ధ్వజమెత్తారు. హత్యల్లో అత్యాచారాల్లో రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో నిలిపిన మహనీయుడు జగన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. యాత్రల పేరుతో ముఖ్యమంత్రి కాళ్ల దగ్గర కూర్చునే దళిత మంత్రులు దళితవాడలోకి వస్తున్నారని ఆ బానిసలను చెప్పులతో రాళ్లతో తరిమి తరిమి కొట్టాలన్నారు. సలహాదారుల పేరుతో ఒకే సామాజిక వర్గానికి కొమ్ముకాస్తూ పదవులు కట్టబెడుతూ ప్రజా సొమ్మును తగలేస్తూ రాచ మర్యాదలు చేస్తున్న జగన్ రెడ్డి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు సంబంధించి కార్పొరేషన్ చైర్మన్‌లకు కనీసం కార్యాలయాలు లేక నిధులు లేక కేవలం తమ కారులపై బోర్డులకే పరిమితమయ్యారు. ఇదేనా సిఎం దళితులపై చూపుతున్న సామాజిక పాలనా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలులో ఉంచి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ రెడ్డికి 2024లో తగిన విధంగా ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమానికి టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం సోషల్ ఆడిట్‌పై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ పిడి సుజాత మాట్లాడుతూ 2022-2023 సంవత్సరానికి గానూ ఉదయగిరి మండలంలోని 17 పంచాయతీలకు సంబంధించి ఎనిమిది కోట్ల 10 లక్షల రూపాయలు వివిధ రకాల ఉపాధి హామీపనులకు ఖర్చు పెట్టారన్నారు. సిఆర్‌పి తమ బృందంతో జరిగిన పనులపై గ్రామాలలో పర్యటించి తయారు చేసిన నివేదికలపై ఈ చర్చ జరుగుతుందన్నారు. ఉపాధి కూలీల నగదు పనుల ప్రదేశంలో కొలతల్లో తప్పులు జరిగినట్లు అయితే అట్టి వారిపై చర్యలు తప్పవన్నారు. సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం సజావుగా సాగడంతో ఉపాధి సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో ఎపిడి గాయత్రి, డివిఒ సురేష్, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఎస్‌ఆర్‌పి వెంకయ్య, ఎపిఒ శ్రీనివాసులు వేణుగోపాల్, ఇసి మురళీకృష్ణ, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికులకు శిక్షణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని జగదేవిపేట కమ్యూనిటీ హాలులో శుక్రవారం ఏంపేడ ఆధ్వర్యంలో ఆక్వా కల్చర్ చెరువులో బయో సెక్యూరిటీ, వ్యక్తిగత పరిశుభ్రత గురించి షెడ్యూల్ కులాల ఆక్వా కార్మికులకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల వ్యక్తిగత పరిరక్షణకు రూ.1500 విలువ చేసే రక్షణ కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ శివరంజన్ మాట్లాడుతూ ఆక్వా సాగులో మెలకువలతో పాటు వ్యక్తిగత రక్షణ ముఖ్యమన్నారు. కార్యక్రమంలో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ అయ్యప్పన్, ఫీల్ టెక్నికల్ ఆఫీసర్ కే అంజయ్య, శాంపిల్ కోఆర్డినేటర్ ఎస్ వినయ్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డిఎంకు విశేష స్పందన

ప్రజాశక్తి-కావలి

ఆర్‌టిసిలో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మంది పాల్గొని తమ సమస్యలు, సూచనలు తెలియజేశారు. ఎపిఎస్ ఆర్‌టిసి, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు వారి సమస్యలు, సూచనలు విని తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. రాజుపాలెంకు చెందిన మహేష్ ప్రతిరోజూ నెల్లూరు కావలి మధ్య ప్రయాణించే ఉద్యోగులకు అనుకూలంగా సాయంత్రం కావలి నెల్లూరు బస్సు వేళలను సవరించమని కోరగా, వెంటనే సవరిస్తామని డిఎం తెలిపారు. కొండాపురంకు చెందిన బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, భాస్కర్‌లు కొండాపురం, ఆదిమూర్తిపురం, చింతలదీవి మీదుగా ఉదయగిరికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, రూట్ సర్వే నిర్వహించి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని డిఎం తెలిపారు. 7.15

పెద్దపవని సర్వీస్‌ను చిన్నపవని వరకు పొడిగించాలని రమేష్ అనే ప్రయాణికుడు కోరగా, పొడి గిస్తామని డిపో మేనేజర్ తెలిపారు. మొత్తం మీద తమ "డయల్ యువర్ డిఎం"కు 11మంది ప్రయాణికుల నుండి వచ్చిన స్పందనపై డిఎం శ్రీనివాసులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్ పాల్గొన్నారు.

ముగిసిన యుటిఎఫ్ దీక్షలు

నిమ్మరసం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి

సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని చేపట్టిన యుటిఎఫ్ తాలూకా నిరవదిక నిరహార దీక్షలు ముగిశాయి. శుక్రవారం తాలూకా కేంద్రం యుటిఎఫ్ కార్యాలయంలో చేపట్టిన నిరవదిక దీక్షలు మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు మున్నా, రామ కృష్ణ అధ్యక్షతన రాష్ట్ర శాఖ పిలుపుతో ఈ దీక్షలు చేపట్టారు. పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని పలువురు ఉపాధ్యాయులు కొత్త జిఒతో ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఈ దీక్షా కార్యక్రమాన్ని సీతారామపురం గౌరవ అధ్యక్షులు గాజుల రంతుజాని నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కార్యక్రమంలో సీతారామపురం అధ్యక్షులు బొగ్యం శ్రీనివాసులు, దుత్తలురు అధ్యక్షులు భాస్కర్, సిపిఎస్ ఉదయగిరి తాలూకా కన్వీనర్ సుబ్బారెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో ఎంఎల్ఎ సమీక్ష

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డిప్రతాప్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-దగదర్తి : ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దగదర్తిలోని సాయిబాబా మందిరంలో శుక్రవారం వైసిపి కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఏకైక నాయకులను కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్ రెడ్డిని సిఎం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని కూడా గెలిపించేందుకు ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరిని కలుపుకొని పోవాలని సూచించారు. చిన్నచిన్న మనస్పు వద్ద ఉంటే పక్కన పెట్టి ప్రతిఒక్కరూ మళ్లీ వైసిపిని అధికారంలో తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిపి తాళ్లూరు ప్రసాద్ నాయుడు, ఉప ఎంపిపి వట్టికాల తిరుపతయ్య, ఎంపిటిసి మహేష్ నాయుడు, నాయకులు, ఉలవపాల ఆంజనేయస్వామి గుడి చైర్మన్ ఇండ్ల వెంకటసుబ్బయ్య, గూగుల వెంకయ్య, వరుణ్‌రెడ్డి, వివేక్ రెడ్డి, గిరినాయుడు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ గెలుపు కోసం 'దువా'

ప్రజాశక్తి-కావలి

కావలి ఎంఎల్ఎ అభ్యర్థిగా మూడోసారి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వైసిపి ప్రకటించిన సందర్భంగా ఆయన అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని ముస్లిం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఎంఎల్ఎను కావలి టౌన్ రైల్వే రోడ్డులోని జామియా మసీద్‌లో ముస్లిం సోదరులతో కలిసి దువా చేశారు. ముస్లిం సోదరులు ఎంఎల్ఎను ఘనంగా స్వాగతిస్తూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

సరస్వతిదేవి విగ్రహం వితరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చిరమన శివాలయానికి దాతలు కర్నాటి మధుసూదన్ రెడ్డి - రాధ దంపతులు నూతన సరస్వతి దేవి పంచలోహ విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో పూజారులు సురేష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహానికి గణపతి పూజతో మొదలై అభిషేకాలు నిర్వహించారు.

కాటంరెడ్డి వంశస్తులతో ఆలయం అభివృద్ధి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని గాంధీ పార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి వారి దేవస్థానం 500 సంవత్సరాలకు పూర్వ చోళరాజులచే నిర్మించబడినదని శాసనాల ద్వారా తెలియజేయడం జరిగిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ చైతన్య, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దుర్గయ్య తెలిపారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1850వ సంవత్సరానికి పూర్వమే ఈ ఆలయానికి చైర్మన్లుగా కాటంరెడ్డి వంశీయులైన కాటంరెడ్డి పెద్ద సుబ్బారెడ్డి, కాటంరెడ్డి రంగారెడ్డి, కాటంరెడ్డి రామిరెడ్డి, కాటంరెడ్డి వెంకటరెడ్డిలు వ్యవహరించి దేవస్థానం అభివద్ధికి పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. ప్రస్తుతం ఈ ఆలయానికి కాటంరెడ్డి వంశీయులైన కాటంరెడ్డి కష్ణారెడ్డి చైర్మన్‌గా ఉంటూ వారి కుటుంబ సభ్యుల సహకారంతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల ఆమోదవు ఉత్తర్వులతో 150 కోట్ల పైగా వెచ్చించి ఈ ఆలయాన్ని పున నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా స్వామివారికి విశాలమైన ప్రాకారము, ఆలయం చుట్టూ అత్యంత సుందరంగా అమ్మవారి అష్టలక్ష్మి దేవత విగ్రహాలు స్వామివారి దశావతారాలను నిర్మించడం జరిగిందన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమారెడ్డి పూర్తి సహాయ సహకారాలతో ఈ ఆలయ పునః నిర్మాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా చేపట్టడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, ధర్మకర్తల మండలి సభ్యులు పోలుదాను వెంకట నాగ సునీల్, పూనూరు వెంకటేశ్వర్లురెడ్డి, బుజ్జమ్మ, అత్తిపల్లి అనూరెడ్డి, సంపూర్ణమ్మ, రుత్వికులు శేఖర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ సిఎంకు రెండు కళ్లు

ప్రజాశక్తి-విడవలూరు

అభివృద్ధి, సంక్షేమం జగన్మోహన్ రెడ్డికి రెండు కళ్లు అని, జరిగిన నాలుగున్నర సంవత్సరంలో మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీకి రూ.కోటి 14లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పూర్తి చేసుకున్న సిసి రోడ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, కోటంరెడ్డి నవీన్ రెడ్డి, పండ్ల అచ్యుత రెడ్డి, ఆవుల వాసు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్నానదిలో వ్యక్తి గల్లంతు

హరికష్ణ (ఫైల్)

ప్రజాశక్తి-కోవూరు

తన ఇద్దరు స్నేహితులతో కలిసి పెన్నానదిలో సరదాగా ఈత ఆడేందుకు వచ్చిన వ్యక్తి ప్రమాదవశాత్తు నదిలోని సుడిగుండంలో కొట్టుకొనిపోయాడు. గల్లంతైన సంఘటన మండలంలోని పోతిరెడ్డి పాళెం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు నగరంలోని బాలాజి నగర్‌కు చెందిన పి. హరికష్ణ(42) ఇద్దరు స్నేహితులతో కలిసి పెన్నానదిలో ప్రతి రోజూ మాదిరిగానే శుక్రవారం కూడ పోతిరెడ్డిపాళెం వద్ద ఈత ఆడేందుకు వచ్చారు. ఇతనికి ఈత ఆడడం అరకొరగా వస్తుండడంతో పెన్నాగట్టు వద్దనే ఉండి ఈత ఆడుతుండేవాడు. పెన్నానదిలో సుడిగుండాలు ఉన్న విషయం తెలియక అతను ఈత ఆడుతూ నీటిప్రవాహంలో కొట్టుకొనిపోయి గల్లంతయ్యాడు. ఇంతలో అక్కడున్న ఇద్దరు స్నేహితులు అతని కోసం ఎంత గాలించిన హరికష్ణ ఆచూకీ కనిపించలేదు. హరికష్ణ తల్లిదండ్రులకు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ రంగనాథ్ గౌడ్ వెంటనే సంటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో, పడవలతో తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి చీకటిపడేవరకు గాలించిన ఎలాంటి ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో హరికష్ణ తండ్రి వెంకటకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

పోతిరెడ్డిపాళెం వద్ద ఉన్న పెన్నా నది వద్ద కొన్ని ప్రాంతాల్లో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరారు.పోతిరెడ్డిపాళెం వద్ద ఉన్న శ్మశాన రోడ్డు, ఇటీవల పెన్నా ఒడ్డున నిర్మించిన శివాలయం వద్ద ఉన్న చోట్ల ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఇటీవల కాలంలో నలుగురు వరకు మృత్యువాత పడ్డారు.ట్రాక్టర్లు, టైరు బండ్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారుల దృష్టికి ఎన్నోమార్లు తీసుకెళ్లారు. అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వేకువ జామున మట్టి, ఇసుక అక్రమ రవాణా జోరుగా తరలిపోతుంది. మితిమీరిన వేగంతో ట్రాక్టర్లను నడుపుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పెన్నా వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

డాక్యుమెంటు పోయినది

నెలవాయి గోపాల్ రెడ్డి, తండ్రి అచ్చిరెడ్డి, ఈదూరు గ్రామం, తోటపల్లి గూడూరు మండలం, నెల్లూరు జిల్లా అనునేను ముత్తుకూరు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు అయిన నా **ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు నెం.2067/2019, తేది: 4-10-2023** న నా ఇంటి వద్ద నుండి తోటపల్లి గూడూరు సెంటర్‌లోని జెరాక్స్ కొరకు తీసుకొని మోటారు బైక్‌లో పోవుచుండగా మార్గ మధ్యలో జారి పడిపోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

నెలవాయి గోపాల్ రెడ్డి, తండ్రి అచ్చిరెడ్డి
ఈదూరు గ్రామం, తోటపల్లి గూడూరు మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: **99892 09807.**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT : MEDCHAL
O.S. NO. 156 OF 2023

BETWEEN:
Padarthi Venkata Sujatha &Others ...Plaintiffs
AND
1.All Concerned
2.The Tahasildar, Shameerper Mandal ...Defendants

NOTICE

Please take notice that above named Plaintiffs have filed the above Suit to declare the Plaintiffs as legal Heirs-cum-successors of Late. Sri. Padarthi Anjaneyulu S/o. Sri. P. Hanumantha Rao in respect of immovable property in the Schedule below. Anybody who has objection/Claim in the above case can appear in the Court either in person or through the duly instructed Counsel to answer all the material questions on **14-11-2023** at **10.30 AM** and are directed to produce the documents upon in support of their defence.

SCHEDULE "B" PROPERTY

All that property H.No. 1020/3, Plot No. 23, admeasuring 250.77 Sq. Yards, at Balaji Nagar, Block-1, Ward-27, Nellore-II (U), bounded by:- **NORTH ::** Site of Aku Pushpalatha **SOUTH ::** Site of Cheemakurthi Basavaiah **EAST ::** Site of Prathi Sadana Sameere **WEST ::** Layout Road

SCHEDULE "C" PROPERTY

All that property bearing Plot No. 98, admeasuring 240 Sq. Yards or 200 Sq. Mtrs., in Survey Nos. 35/1, 35/2, 36/2, 47/4 situated at Maduranagar, Kumkumpudi Village, Venkatachalam Mandal, Nellore District.
NORTH : Plot No. 116 **SOUTH :** Plot No. 97 **EAST :** 30Feet Wide Layout Road **WEST :** Plot No. 99

Take Notice that in case no objections are received on the said date, the case will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)

S/d. - M/s. GVS Ganesh & A. Bharath Kumar Reddy,
Advocates
H.No. 10-2-7/A, Flat No. 202,
Kedar Abode, A-C Guards,
Hyderabad - 500 004
Cell : 9959391029